## మంత్రి చేతులమీదుగా అవార్డులు అందుకున్న అదనపు కలెక్టర్, డిఆర్డిఓ

**-రుణాల రికవరి లో వరంగల్ జిల్లాకు మొదటి స్థానం**

**-గ్రామీణ స్థాయిలో సేర్ఫ్ పట్టణ, స్థాయిలో మెప్మాకు దక్కిన అవార్డులు**



**వరంగల్ బ్యూరో, మార్చి 26 (ప్రజాజ్యోతి):** 2023-24 ఆర్థిక సం.కి సంబంధించి స్త్రీ నిధి ద్వారా రుణాలు ఇప్పించడం మరియు రికవరీ చేయించడంలో వరంగల్ జిల్లా గ్రామీణ స్థాయి లో సేర్ఫ్, పట్టణ స్థాయి లో మెప్మా విభాగాలు రాష్ట్రంలోనే అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచినందుకు హైదరాబాద్ లోని ఇంజనీరింగ్ స్టాప్ కాలేజ్ ఆఫ్ ఇండియా గచ్చిబౌలి ఆడిటోరియంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమం లో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) చేతుల మీదుగా మెప్మా విభాగం నుండి ఇన్చార్జి పిడి / అదనపు కలెక్టర్ సంధ్యారాణి, సెర్ఫ్ విభాగం నుండి డి ఆర్ డి ఓ కౌసల్యదేవి అవార్డులను స్వీకరించారు. అవార్డు రావడానికి క్షేత్ర స్థాయి సిబ్బంది నుండి జిల్లా స్థాయి సిబ్బంది వారు చేసిన


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## వరంగల్

హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం

గురువారం 27,మార్చి, 2025 www.prajajyothinews.com పేజీలు : 9








# పర్యావరణ సమతుల్యతను పెంపొందించాలి

**హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి, 26(ప్రజాజ్యోతి):**

ప్రపంచంలో మానవాళి సుస్థిరత సాధించాలంటే పర్యావరణ సమతుల్యం తప్పనిసరి అని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. బుధవారం హనుమకొండలోని పింగిలి మహిళా కళాశాలలో ఇంటర్ డిసిప్లినరీ మెటీరియల్స్ సైన్స్ ఫర్ సస్టేనబుల్ ఎనర్జీ అండ్ ఎన్విరాన్మెంట్ (ఎన్ సిఐఎంఎస్ఎస్ ఈఈ - 2025)“ అనే అంశంపై రెండు రోజుల నేషనల్ కాన్ఫరెన్స్ ప్రారంభమైంది. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ డా. బి. చంద్రమౌళి అధ్యక్షత వహించగా,ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య హాజరయ్యారు.

## పర్యావరణంతోనే మానవాళి మనుగడ సాధ్యం..!

### -హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య..!

ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ప్రసంగిస్తూ ఆధునిక ప్రపంచంలో సుస్థిరాభివృద్ధి సాధించుటకు వివిధ రకాల శక్తి వనరులను సంరక్షించుకోవడానికి, పర్యావరణ సమతుల్యతను పెంపొందించాలని,దాని కోసం మెటీరియల్ సైన్స్ దోహద పడుతుందని అన్నారు. నూతన ఆవిష్కరణలు సృజనాత్మక ఆలోచనావిదానాలతో సుస్తిరాభివృద్ధిలో భాగం కావాలని,వివిధ రకాల నైపుణ్యాలను వినియోగించుకొని లెర్న్ ఇట్ బై డూ ఇట్ అనే భౌతిక శాస్త్ర భావన ద్వార అవకాశాలను అందిపుచ్చుకొని విద్యార్థులు ప్రగతి పథంలో ముందుకు వెళ్లాలని సూచించారు. అనంతరం కళాశాలను సందర్శించి..

వివరాలు 2లో..

# ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**నర్సంపేట,మార్చి, 26(ప్రజాజ్యోతి):**

నర్సంపేట మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి ఎల్ఆర్ఎస్ క్రింద క్రమబద్ధీకరణకు చేపడుతున్న కార్యక్రమాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 26 ఆగస్టు 2020కు ముందు రిజిస్ట్రేషన్ అయిన ప్లాట్లు, లే అవుట్ల క్రమబద్ధీకరణ ఈ నెల 31 తో ముగుస్తున్నందున దరఖాస్తుదారులు త్వరితగతిన ఫీజు చెల్లించి 25 శాతం రిబెట్ పొందవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ప్లాట్ల క్రమబద్దీకరణకు వచ్చిన దరకాస్తుదారులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆడిగి తెలుసుకొగా అధికారులు బాగా స్పందిస్తున్నారని వారు తెలిపారు. నర్సంపేట మునిసిపల్ పరిధిలో 5732 మంది దరకాస్తూ చేసుకోగా 2271 క్రమబద్దీకరణకు మంజూరు చేయగా, 293 మంది ఫీజు చెల్లించారని, 186 మందికి క్రమబద్దీకరణ పత్రాలు అందజేయడం జరిగిందని అధికారులు కలెక్టర్ కు తెలిపారు. ఈ సదావకాశాన్ని వినియోగించుకొని దరఖాస్తు దారులు సకాలంలో లే అవుట్ల క్రమబద్ధీకరణ చేయించుకోవాలని తెలిపారు. దరఖాస్తు దారులు రుసుము చెల్లించిన 48 గంటల్లోగానే ప్రొసీడింగ్స్ జారీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ సంధ్య, టి పి ఓ వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి చేతులమీదుగా అవార్డులు అందుకున్న అదనపు కలెక్టర్, డిఆర్డిఓ



కృషికి తో పాటు మంత్రి, ఎమ్మెల్యేల కృషికి వారి ప్రోత్సాహానికి గాను ఉత్తమ పురస్కారం అవార్డు దక్కడం సంతోషంగా ఉందని ఇన్చార్జి పిడి/ అదనపు కలెక్టర్ సంధ్యారాణి, సెర్ప్ విభాగం నుండి డి ఆర్ డి ఓ కౌసల్యదేవి లు హర్షం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు మెదక్ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి లకు కళాభివందనాలు

**- తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల కళావేదిక అధ్యక్షుడు : గుగ్గిళ్ళ ఎల్లన్న**



**జనగామ స్టాఫ్ రిపోర్టర్, మార్చి, 26(ప్రజాజ్యోతి):** తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారులకు సాంస్కృతిక సారధిలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని నిండు శాసనసభలో, శాసనమండలిలో తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ ధూంధాం కళాకారులకు న్యాయం జరగాలని కళాకారుల బాధలను వివరించిన సిర్పూర్ కాగజ్ నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, మెదక్ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి లకు కృతజ్ఞతలు, కళాభివందనాలు పాదాభివందనాలు తెలియజేస్తున్నట్లు గుగ్గిళ్ళ ఎల్లన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల రాష్ట్ర కమిటీ అనువోజ్ వెంకటేశం, దరువు అంజన్న, నకిరేకంటి కిరణ్ కుమార్, తెలంగాణ కళావేదిక రాష్ట్ర అధ్యక్షులు, గజవెల్లి ప్రతాప్ తెలంగాణ కళావేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదేశానుసారం పాలకుర్తి నియోజకవర్గ స్థాయి కృతజ్ఞతా సభా సమావేశం బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల తెలంగాణ కళావేదిక అధ్యక్షుడు గుగ్గిళ్ళ ఎల్లన్న, తెలంగాణ కళావేదిక సలహాదారులు అందే సోమన్న, డప్పు సోమేశ్, నక్క లింగన్న యాదవ్, చెరిపెల్లి (డప్పు) సునీల్ పాలకుర్తి నియోజకవర్గం ఉద్యమ నిరుద్యోగ కళాకారులు పాల్గొన్నారు.

## ఆదర్శనగర్ శ్రీ అభయంజనేయస్వామీ పున:నిర్మాణం కోసం విరాళం అందజేసిన జీ.కే.రాంబాబు



**సంగెం,గీసుగొండ,,మార్చి, 26(ప్రజాజ్యోతి):** గ్రేటర్ వరంగల్ 17వ డివిజన్ జానపాక ఆదర్శ నగర్ లో శ్రీ అభయాంజనేయంస్వామి దేవస్థానంలో మహాశివుని విగ్రహం ప్రతిష్టకు ఆలయ పున:నిర్మాణం కొరకు ఆలయ అభివృద్ధి కమిటీకి బుధవారం రోజున బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ గట్టికొప్పుల రాంబాబు రూ. 5016/-అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు జాలిగాపు రాంప్రసాద్,డివిజన్ ప్రధాన కార్యదర్శి శంకతాల శ్రీనివాస్,నాయకులు బొమ్మగాని దిలీప్,శ్రీకాంత్,బోసు రాజేష్,17వ డివిజన్ నాయకులు శ్రీనివాస్,హరి నాయకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కార్యకర్తకు పరామర్శ



**కొడకండ్ల రూరల్, ,మార్చి, 26(ప్రజాజ్యోతి):** మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అయిత రాజు ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న సందర్భంగా బుధవారం పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి అయిత రాజును రంగాపురం లోని వారి ఇంటి వద్ద పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్, మండల యూత్ అధ్యక్షుడు యాకేష్, మండల కాంగ్రెస్ నాయకులు, మహిళ నాయకులు, యువజన నాయకులు, స్థానిక గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పర్యావరణ సమతుల్యతను పెంపొందించాలి: కలెక్టర్

**హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి, 26(ప్రజాజ్యోతి):**
ప్రపంచంలో మానవాళి సుస్థిరత సాధించాలంటే పర్యావరణ సమతుల్యం తప్పనిసరి అని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. బుధవారం హనుమకొండలోని పింగిలి మహిళా కళాశాలలో ఇంటర్ డిసిప్లినరీ మెటీరియల్స్ సైన్స్ ఫర్ సస్టేనబుల్ ఎనర్జీ అండ్ ఎన్విరాన్మెంట్ (ఎన్ సిఐఎంఎస్ఎస్ ఈఈ -2025)" అనే అంశంపై రెండు రోజుల నేషనల్ కాన్ఫరెన్స్ ప్రారంభమైంది. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ డా. బి. చంద్రమౌళి అధ్యక్షత వహించగా,ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య హాజరయ్యారు. ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ప్రసంగిస్తూ ఆధునిక ప్రపంచంలో సుస్థిరాభివృద్ధి సాధించుటకు వివిధ రకాల శక్తి వనరులను సంరక్షించుకోవడానికి, పర్యావరణ సమతుల్యతను పెంపొందించాలని,దాని కోసం మెటీరియల్ సైన్స్ దోహద పడుతుందని అన్నారు. నూతన ఆవిష్కరణలు సృజనాత్మక ఆలోచనావిదానాలతో సుస్తిరాభివృద్ధిలో భాగం కావాలని,వివిధ రకాల నైపుణ్యాలను వినియోగించుకొని లెర్న్ ఇట్ బై డూ ఇట్ అనే భౌతిక శాస్త్ర భావన ద్వార అవకాశాలను అందిపుచ్చుకొని విద్యార్థులు ప్రగతి పథంలో ముందుకు వెళ్లాలని సూచించారు. అనంతరం కళాశాలను సందర్శించి కళాశాల గురించి ప్రస్తావిస్తూ నాక్ ఏ ప్లస్ ప్లస్ లేదా ఎక్సలెన్స్ గ్రేడ్ రావడానికి కావలసిన అన్నిరకాల వసతుల కల్పన,ముఖ్యంగా కళాశాల అదనపు తరగతి గదులు,కళాశాలకు కావలసిన పోటీ పరీక్షల పుస్తకాల ఏర్పాటు,కళాశాలలో బొటానికల్ గార్డెన్ నిర్మాణం , విద్యార్థులకు వైద్య వసతి,సోలార్ ఎనర్జీ కల్పన,మంచినీటి సౌకర్యం,ఇంకుడు గుంతల ఏర్పాటు, అడ్వాన్స్ కంప్యూటర్ లాబ్ ఏర్పాటుకు తోడ్పాటు అందిస్తామనీ,కళాశాలవసతి గృహం పై అదనపు అంతస్తు నిర్మాణంకోసం సంబంధిత అధికారులు మరియు ప్రభుత్వంతో మాట్లాడి సహాయం చేస్తామని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మెటీరియల్ సైన్స్ లో నూతన ఆవిష్కరణల ద్వార వివిధ శక్తి వనరులను ,పర్యావరణమును పరి రక్షించుకోవాలని అన్నారు. వరంగల్ ఎన్ ఐ టీ ఫిజిక్స్ ప్రొఫెసర్ డి. హరినాథ్ కాన్ఫరెన్స్ లో కీలకోపన్యాసం చేస్తూ మెటీరియల్ సైన్స్ ను వినియోగించుకొని వివిధ రకాల ప్రాణుల ఆకారాల మాదిరితో బుల్లెట్ ట్రెయిన్,అత్యాధునిక వాహనాలను తయారు చేయడం జరిగిందన్నారు. సదస్సు కన్వీనర్,అర్గనైజింగ్ సెక్రటరీ డా. పి. అరుణ జాతీయ కాన్ఫరెన్స్ యొక్క ప్రాధాన్యతను తెలియస్తూ పర్యావరణ స్పృహ సుస్తిరాభివృద్దిలో నూతన సాంకేతికతలో ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ ఉపయోగపడుతున్నాయని అన్నారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన వరంగల్ ఎన్ వై కె డిప్యూటీ డైరెక్టర్ సి హెచ్ అన్వేష్ మాట్లాడుతూ వివిధ రకాల స్కిల్స్ పెంపొందించుకోవడం ద్వారా విద్యార్థులు శాస్త్ర విజ్ఞాన రంగంలో అగ్రగామిగా నిలవాలనీ,ఎలాన్ మస్క్ లాంటి ప్రపంచ దిగ్గజాల ఆలోచనా ధోరణిని అలవర్చుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా అతిథులు ఫిజిక్స్ జాతీయ సదస్సు నిర్వాహకులను అభినందించారు. ఈ సదస్సులో 120 మంది రాసిన పరిశోధక పత్ర వ్యాసాలను ఐ



ఎస్ బి ఎన్ తో సావనేర్ ను కలెక్టర్ అతిథుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. తదనంతరం అతిథులను పుష్పగుచ్చం,శాలువా,జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. వివిధ కళాశాలల నుండి వచ్చిన ఉపన్యాసకులు,పరిశోధకులు,ఔత్సాహికులు టెక్నికల్ సేష్షన్ లోతమ పరిశోధన పత్రాలను సమర్పించారు. ప్రత్యేకమైన ప్రదర్శనను ఏర్పాటు చేయగా ఇది అందరినీ అలరించింది. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుహాసిని, కో కన్వీనర్ ఈ. కవిత,ఐ క్యూ ఏ సీ కోఆర్డినేటర్ డా .సురేష్ బాబు,అకడమిక్ కో ఆర్డినేటర్ డా. ఎం. అరుణ,అధ్యాపకులు హెప్సిబా,ప్రవీణ్ కుమార్ ,పద్మ,సుజాత,మధు,సారంగపాణి,రత్న మాల,సునీత,శ్రీలత,ఉదయశ్రీ,ప్రశాంతి,లక్ష్మీకాంత ం,,యుగంధర్,రాజు,రమేశ్ కుమార్ ,రాజిరెడ్డి,రాజేశ్వరి,మమత,బాలరాజు, లకన్సింగ్,సుభాషిణి ,సుమలతసమత,సురేష్,రాజ్ కుమార్,భారతి,కృష్ణ, మరియు భోధన బోధనేతర సిబ్బంది,ఇతర కళాశాలల అధ్యాపకులు,పరిశోధకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఒకే దేశం ఒకే ఎన్నిక ద్వారా దేశ ప్రజలకు మేలు

**శాయంపేట మార్చి 26 ప్రజా జ్యోతి :**
మండలంలోని హుస్సేన్ పల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో ఒకే దేశం, ఒకే ఎన్నిక అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదువు రామచంద్ర రెడ్డి హాజరై మాట్లాడారు. ఒకే దేశం ఒకే ఎన్నిక అనగా లోక్సభ రాష్ట్ర అసెంబ్లీ స్థానిక సంస్థల ఎన్నికలను ఒకేసారి నిర్వహించడం ఎన్నికల చక్రాలను సరళీకృతం చేయడం ఖర్చును తగ్గించడం పరిపాలన సామర్థ్యాన్ని పెంచడం ప్రధాన లక్ష్యాలు బిజెపి దీన్ని 1984 లోనే మేనిఫెస్టోలో పెట్టింది అన్నారు. ఈ విషయం గతంలో మెజార్టీ లేకపోవడం వల్ల ఇతర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వల్ల ముందుకు వెళ్లలేక పోయిందని మళ్లీ 2019 - 2024 మేనిఫెస్టోలో పెట్టి బిజెపి తన నిబద్ధతను చాటి చెప్పిందని వన్ నేషన్ వన్ ఎలక్షన్ ద్వారా భారీగా ఎన్నికల ఖర్చు తగ్గుతుందని పరిపాలనలో స్థిరత్వం ఏర్పడి ప్రభుత్వం నిర్వహించే ఎలాంటి పాలసీలకైనా అంతరాయం ఉండదని సమైక్య సమన్వయం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను సమన్వయించుకోబడుతుందని ప్రతి ఓటరు ఎన్నికలలో పాల్గొనే విధంగా ప్రజాస్వామ్యం మెరుగుపడుతుందని ఆర్థిక వృద్ధి చెంది స్థిరమైన పాలన పెట్టుబడులను ఆకర్షిస్తుందని ఒకే దేశం ఒకే ఎన్నిక మనదేశంలోనే కాకుండా ప్రపంచంలో ఇతర దేశాలలో కూడా ఈ విధమైన ఎన్నికల నిర్వహించుకుంటారని అన్నారు. స్వీడన్, దక్షిణాఫ్రికా ఇతర అభివృద్ధి చెందిన దేశాలలో కూడా ఒకే సమయంలో ఎన్నికల నిర్వహించుకుంటున్నారు




అన్నారు. ఈ ఎన్నికలు నిర్వహించుకోవడం వల్ల 4. 5 లక్షల కోట్ల రూపాయలు పొదుపు జరుగుతుందని ఇలా పొదుపు జరగడం వల్ల దేశ ప్రజలకు మేలు జరుగుతుందని ఎన్నికల ఖర్చులలో అవినీతి తగ్గుతుందని ఇక ఈ ఎన్నికల అమలు చేసే విధానం మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవిద్నత్వంలో ఉన్న హై లెవెల్ కమిటీ ఈ యొక్క అంశంపై సమగ్ర అధ్యయనం చేసి మొదటి దశ లోక్ సభ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు కలిపి నిర్వహించి తరువాత 100 రోజులలో స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహిస్తారని ప్రతిపక్షాలు కావాలనే ఈ ఒకే దేశం ఒకే ఎన్నికపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నాయని కానీ నిజానికి సమైక్య నిర్మాణం పై ప్రభావం కేంద్ర ప్రభుత్వ పార్టీకి ఎలాంటి ప్రయోజనం కలుగుతుందోనని విభిన్న పార్టీల ప్రాధాన్యత తగ్గిపోతుందని అనే అపోహతోనే ఈ విధానాన్ని ప్రతిపక్షాలు వ్యతిరేకిస్తున్నాయని కానీ నిజానికి రాష్ట్ర పార్టీలకు ఎలాంటి నష్టం కలగదు స్థానిక పార్టీల ప్రాముఖ్యత కొనసాగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి, జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పు రాజు, యువర్ మోర్చా జిల్లా కార్యదర్శి లేడి శివ మండల ప్రధాన కార్యదర్శి మామిడి విజయ్ మండల ఉపాధ్యక్షుడు మోత్కూరు సత్యనారాయణ, బూత్ అధ్యక్షులు కన్నెబోయిన రమేష్, బాసాని నవీన్, పున్నం సాంబయ్య, మునుకుంట్ల చంద్రమౌళి, వంగళ భాస్కర్ రెడ్డి, మూడేళ్ల పైడి, బత్తుల రాజేష్ సీనియర్ నాయకులు భూతం తిరుపతి, కోమటి రాజశేఖర్, మూడేళ్ల రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు44

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మండల ఏపీవోను బదిలీ చెయ్యండి



**మరిపెడ,మార్చి, 26(ప్రజాజ్యోతి):**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మరిపెడ మండలం ఏ పీ ఓ గా విధులు నిర్వహిస్తున్న మంగమ్మ దీర్ఘకాలికంగా ఒకే చోట గత 13 సంవత్సరాలుగా పనిచేస్తూ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నందున బదిలీ చేయాలని డి ఆర్ డి ఓ పి డి కి వినతి పత్రం ఇచ్చిన సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ.. ఈ సందర్భంగా ప్రకటనలో తెలియజేస్తూమరిపెడ మండలంలో ఉపాధి హామీ పనుల్లో అవినీతి అవకతవకలు ఇటీవల కాలంలో భారీ స్థాయిలో బయటపడటం తన సొంత మండలం లోని తాను దీర్ఘకాలంగా పనిచేయడం వలన రాజకీయ ప్రాబల్యం ఉండటం వలన సాధారణ బదిలీలు జరిగిన కూడా తాను ఇక నుండి బదిలీ కాకుండా మళ్లీ ఇదే చోట యధావిధిగా పోస్టింగ్ లో కొనసాగుతూ వస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా జరిగిన సాధారణ బదిలీలల్లో అందరూ ఏ పీ ఓ లు నాలుగు ఐదు సంవత్సరాలకి ఇతర మండలాలకు బదిలీ అయినారు కానీ మరిపెడ ఏపీవో మాత్రం గత 13 సంవత్సరాల నుండి మరిపెడ మండలం నుండి బదిలీ కాలేదు ఈ మండలం నుండి బదిలీ చేయాలని పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది అని తెలియజేశారు.

## అయిత షారోన్ కుమార్ ను ఆసుపత్రిలో పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన ఎస్.ఆర్.ఆర్. ఫౌండేషన్



**రాయపర్తి, మార్చి, 26(ప్రజాజ్యోతి):**
రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం రాయపర్తి మండల కేంద్రానికి చెందిన బి. ఆర్. ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఐత కుమార్ కుమారుడు ఐత షారుణ్ కుమార్ అనారోగ్యం తో వరంగల్ గాంధీ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా వారిని హాస్పిటల్ లో పరామర్శించి, ఏస్. అర్. అర్. ఫౌండేషన్ నుండి 6000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఎస్. ఆర్. ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బి. ఆర్. ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సహాయం ను వారికీ అందించిన ఫౌండేషన్ అధికార ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ ఎం. పీ. టీసీ ఐత రామ్ చందర్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, పార్టీ ముఖ్య నాయకులు ఐత రాజు, ఐత రవి, పిరని రవీందర్, పిరని రాజు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ దశదినకర్మకు హాజరైన ఎర్రబెల్లి స్వర్ణ వరదరాజేశ్వరరావు



**ఐనవోలు మార్చి, 26(ప్రజాజ్యోతి):**
హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం పంతిని గ్రామ మాజీ ఎంపిటిసి కీర్తిశేషులు బోయినపల్లి సోమేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి పదవ రోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ – వరదరాజెశ్వర్రావు పంతిని గ్రామం లోని వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు మడూరి మల్లేశం కాంగ్రెస్ నాయకులు ఎల్ల కుమార్, చిర్ర శ్రీనివాసు, మాజీ సర్పంచ్ ప్రేమలత పూర్ణచందర్ రావు , స్వామి, మహేందర్, శ్రీధర్, . చిన్ని, రమేష్ రాజు, కంకర శ్రీనివాస్ , పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో పన్నుల భారాన్ని తగ్గించాలి

**-సిపిఐ(ఎం)మండల కమిటీ సమావేశంలో**
**-జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య**



**మరిపెడ,మార్చి, 26(ప్రజాజ్యోతి):**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ లో పెంచిన పన్నుల భారాన్ని తగ్గించాలని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని జరిగిన మండల కమిటీ సమావేశంలో వీరయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న మరిపెడను ఏకంగా మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడం తదనంతరమే తన స్వార్థ రాజకీయాల కోసం పన్నులు పెంచడంతో కొంతమందికి భారంగా మారిందని వీరయ్య ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా పన్నులు పెంచడంతో పట్టణ ప్రజలు తట్టుకోలేని పరిస్థితుల్లో ఉన్నారని తెలిపారు. 500 జనాభా కలిగిన తండాలను తండ పంచాయతీలు చేయకుండా మున్సిపాలిటీలో యాడ్ చేసి తండాలను పట్టణ కేంద్రాలను ఒకే కోణంతో చూడడం సరైనది కాదన్నారు. 2017 ఏర్పడిన మున్సిపాలిటీ తండాలలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే ఉన్న చందంగా ఉందని ఆరోపించారు. అంతేగాక గతంలో వచ్చిన నిధులు మున్సిపాలిటీకి ఖర్చు పెట్టిన వివరాలను బహిర్గతం చేయాలని అధికారులను కోరారు. మున్సిపాలిటీ వచ్చిన నిధులన్నీ అభివృద్ధి చేయకుండానే ఎవరి జేబులోకి వెళ్ళాయో పట్టణ ప్రజలందరికీ తెలుసన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునర్ ఆలోచన చేసి పెంచిన ఇంటి పన్ను ఆదాయ పన్ను భారాన్ని తగ్గించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇది ఇలా ఉంటే పట్టణంలో కొన్ని వార్డులలో మంచినీటి కొరత ఏర్పడుతుందని మిషన్ భగీరథ నీరు పూర్తిస్థాయిలో అందటం లేదని అధికారులు స్పందించి తాగునీటి కొరత లేకుండా చూడాలని కోరారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, పార్టీ ఆర్గనైజర్ బాణాల రాజయ్య, మండల కమిటీ సభ్యులు కందాల రమేష్, కొండ ఉప్పలయ్య, బోడపట్ల రాజశేఖర్, దొంతు మమత తదితరులు పాల్గొన్నారు.

## జీవితం జీవించడానికే.. ఆత్మహత్యల నివారణ సామాజిక బాధ్యత..

**-ఆత్మహత్యలు వద్దు జీవితం ముద్దు**
**- ఆత్మహత్యల నివారణ కమిటీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ పరికిపండ్ల అశోక్**
**-సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్**




**మరిపెడ,మార్చి, 26(ప్రజాజ్యోతి):**
జీవితం జీవించడానికే,ఆత్మహత్యలకు పాల్పడవద్దని,కష్టాలు ఎదురైనప్పుడు ధైర్యంతో ఎదుర్కొని ముందుకు సాగాలని ఆత్మహత్యల నివారణ కమిటీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ పిలుపునిచ్చారు బుధవారం మరిపెడ లో ఆత్మహత్యల నివారణ కమిటీ మరియు సైకాలజిస్ట్ ల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఆత్మహత్యల నివారణ సదస్సుల కరపత్రాలు, బ్రోచంర్లను విడుదల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆత్మహత్యల నివారణ కమిటీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ ఆత్మహత్య ప్రయత్నం చేసుకునే వ్యక్తుల పట్ల,సమాజం స్వాంతన చేకూర్చి మానసిక ధైర్యాన్ని నింపాలని, తనకి ఎవరూ లేరనే అగాధాన్ని పూడ్చే ప్రయత్నంతో భరోసా నింపాలని, కష్టాల్లో ఉన్న వ్యక్తికి తనకు ఉన్న అన్ని దారులు మూసుకుపోయినప్పుడే ఆత్మహత్య ప్రయత్నం అనేదారితెరుచుకుంటుందని, ఆ ప్రమాదకరక్షణంలోమే మున్నామంటూ భరోసానిస్తే బయటపడతారని తెలిపారు. మరిపెడ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ అశోక్ గత పది సంవత్సరాలుగా ఆత్మహత్యల నివారణకు కృషి చేస్తూ ఇప్పటివరకు 28 మంది జీవితాలను కాపాడటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ సతీష్, సూరత్ తెలంగాణ ఉద్యమకారుడు మచ్చ వీరన్న,భారతి చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి కృతజ్ఞతలు..

**యూత్ కాంగ్రెస్ హుస్నాబాద్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ శనిగరపు సాహూ.**



**ఎల్కతుర్తి మార్చి, 26(ప్రజాజ్యోతి):**
హుస్నాబాద్ కి శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్ మంజూరు చేస్తూ జీవో నెంబర్ 18 ద్వారా తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా ఇందుకుగాను 44. 12 కోట్ల రూపాయలు మంజూరు చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్కకి,రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమశాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కి, హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అని యూత్ కాంగ్రెస్ హుస్నాబాద్ అసెంబ్లీ జనరల్ సెక్రటరీ శనిగరపు సాహు అన్నారు, ఈ సందర్భంగా సాహు మాట్లాడుతూ. స్వరాష్ట్ర ఏర్పాటు నుంచి వ్యవసాయ రంగానికి నీరు, విద్య రంగాన్ని, అభివృద్ధి లో చేసిన దాఖలు లేవని అని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్య ,వైద్యము, ఉద్యోగం కల్పించాలనే లక్ష్యంతో నూతన ప్రభుత్వంగా ఏర్పడిన సంవత్సరాలలోపు 59000 ఉద్యోగాలు కల్పించడం జరిగిందని అన్నారు ప్రజలకు ఇచ్చినటువ ంటి ప్రతి హామీని సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తూ వస్తుందని పేర్కొన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ హుస్నాబాద్ నియోజకవర్గ శాసనస భ్యులుగా గెలిచిన తర్వాత విద్యా సంస్థలు కోహెడలో ఇంటిగ్రేటెడ్ ఇంట ర్నేషనల్ స్కూల్ ఇప్పటికే శంకుస్థా పన చేయడమైందని అన్నారు భీమదేవరపల్లి మండల ంలో నవోదయ స్కూల్ ప్రపోజల్ లో ఉందని ఎల్కతుర్తి మండలంలో ట్రిపుల్ఐటీ అక్కన్నపేట, భీమదేవరపల్లి మండలంలో ఇండస్ట్రియల్ పార్క్ నెలకొల్పుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో మంత్రి కోట నుండి సిసి రోడ్లు డ్రైనేజ్ నిర్మాణాలకు సంఘ భవనాలకు అభివృద్ధి లక్ష్యంగా నిధులు మంజూరు చేస్తున్నారని అన్నారు ఎల్కతుర్తి మండల కేంద్రంలో త్రిబుల్ఐటీ విద్య సంస్థ నెలకొల్పడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని మరియు ఎల్కతుర్తి జంక్షన్ సుందరీక రణ పనులు జరుగుతున్నప్పటికీ తదితర ప్రభుత్వ కార్యాలయాలు నిర్మాణాలకు ప్రపోజల్ లో ఉన్నాయని అన్నారు అదేవిధంగా హుస్నాబాద్ నియోజకవర్గానికి శాతవాహన యూనివర్సిటీ అనుబంధంతో ఇంజనీరిం గ్ కళాశాల హుస్నాబాద్ నియోజకవర్గంలో నెలకొల్ప డం చాలా హర్షించదగ్గ విషయమని ఇంజనీరింగ్ కాలేజ్ మంజూరు కోసం కృషిచేసిన రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతున్నామని శనిగరపు సాహూ అన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు గడువు తేదీ పొడిగించాలి..

**-ధర్మసమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి బొంకూరి రాజు**



**ఎల్కతుర్తి మార్చి, 26(ప్రజాజ్యోతి):**
ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ధర్మ సమాజ్ పార్టీ హను మకొండ జిల్లా కార్యదర్శి బొంకూరి రాజు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు గడువు ఏప్రిల్ 5 వరకు మాత్రమే ఉండడంతో కులము ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం రాష్ట్రవ్యాప్తంగా లక్షల సంఖ్యలో యువత దరఖాస్తు చేసుకున్నారు తాసిల్దార్ కార్యాలయంలో పని భారంతో ఆలస్యం అయ్యే అవకాశం ఉన్నందున ప్రభుత్వం ఈ సమస్యను గుర్తించి రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువు తేదీని పొడిగించాలి అన్నారు. రేషన్ కార్డు లేని యువత ఆందోళన చెందుతున్నారు కావున వారికి అవకాశం కల్పించాలి గతంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎంపిక కాబడిన లబ్ధిదారులకు ఇప్పటివరకు నిధులు మంజూరు కాలేదు తక్షణమే వారికి నిధులు మంజూరు చేసి యూనిట్లు గ్రౌండింగ్ చేయాలి. రాష్ట్ర వార్షిక బడ్జెట్లో నిధుల కేటాయి ంపులు కాగితాలకే పరిమితం కాకుండా ప్రభుత్వం చిత్తశుద్ధితో నిధులు మంజూరు చేసి బడుగు బలహీన వర్గాల యువకుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు బ్యాంకు లింకేజీ వలన బీసీ ఎస్సీ ఎస్టీ యువకులు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుంది ప్రభుత్వం ఈ సమస్యను గుర్తించి కార్పొరేషన్ల ద్వారా నేరుగా యూనిట్లు గ్రౌండింగ్ జరిగేలా చూడాలి లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని ఈ సందర్భంగా బొంకూరి రాజు అన్నారు.

## ఏరియా హాస్పిటల్ ను సందర్శించిన మంతిని సూపర్డెంట్ డాక్టర్ రాజశేఖర్ బృందం

**-రోగుల సౌకర్యాలు పరిశుభ్రతని అభినందించిన కార్యకల్ప బృందం**




**వర్ధన్నపేట మార్చి, 26(ప్రజాజ్యోతి):** తెలంగాణ వైద్య శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యకల్ప కార్యక్రమంలో భాగంగా బుధవారం వర్ధన్నపేట ఏరియా హాస్పిటల్ ని మంథిని సూపర్డెంట్ డాక్టర్ రాజశేఖర్ బృందం సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ వారి సిబ్బందితో కలిసి ఏరియా హాస్పిటల్ లోని వివిధ వార్డులని ఆపరేషన్ థియేటర్లోని క్యాజువాలిటీ ఓపిడి ల్యాబ్ తదితర వార్డులని స్వయంగా సందర్శించి పలువురు రోగులతో స్వయంగా ముచ్చటించి వారికి సకాలంలో అందిస్తున్న డైట్ వివరాలని, వైద్యులు సకాలంలో అందుబాటులో ఉంటున్నారా లేరా అని తెలుసుకుని, ఆనందాన్ని వ్యక్తపరిచారు. ప్రత్యేకంగా హాస్పిటల్ ని సుందరీకారంగా పరిశుభ్రంగా తీర్చిదిద్దిన శానిటైజేషన్ సిబ్బందిని, నర్సింగ్ సూపర్డెంట్ ఫ్లోరెన్స్ ని, అభినందించారు. రాష్ట్రంలో కార్యకల్ప కార్యక్రమం లో ఆసుపత్రి పరిశుభ్రత రోగులపై తీసుకునే శ్రద్ధ వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచే ఆ ఆసుపత్రిని సిబ్బందిని డాక్టర్లని ప్రోత్సాహకరంగా చేయుటకు నగదు బహుమతి (25, లక్షలు) మొదటి, ద్వితీయ తృతీయ బహుమతులు ఇచ్చే ప్రభుత్వ కార్యక్రమం ఉన్నందున బుధవారం అసిస్టెంట్ లో భాగంగా విచ్చేసిన మంథిని డాక్టర్ రాజశేఖర్ బృందం. ఏరియా హాస్పిటల్ ని సందర్శించి, డాక్టర్లని సిబ్బందిని ప్రత్యేకంగా వారి సేవలని,కొనియాడారు. రాబోయే అసిస్టెంట్ లో ఆసుపత్రి పేరు సిఫార్సు చేశారని తెలుపుటకు సంతోషించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ సూపర్డెంట్ డాక్టర్ రామ్మూర్తి, ఆర్ ఎం ఓ. డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ భరత్, నర్సింగ్ సూపర్డెంట్ ఫ్లోరెన్స్, సిస్టర్ తిరుమల, సిస్టర్ మెరియం ఇతర డాక్టర్లు సానిటైజేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఫోర్స్ పాఠశాలలో పర్యావరణ పరిరక్షణ పై వ్యాసరచన పోటీలు

**-పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు**

**- బహుమతులు అందజేసిన కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం**




**వర్ధన్నపేట మార్చి, 26 (ప్రజాజ్యోతి):** పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం అన్నారు. బుధవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఆల్ ఫోర్స్ పాఠశాలలో చైతన్య కళా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన పర్యావరణ పరిరక్షణ వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ముఖ్యఅతిథిగా హాజరై ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈగ మల్లేశం మాట్లాడుతూ.... మానవ చర్యల కారణంగా పర్యావరణానికి ముప్పు ఏర్పడుతోందన్నారు. చైతన్య కళా సంస్థ వారు పర్యావరణ పరిరక్షణపై ఇలాంటి చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయం అన్నారు. అదేవిధంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్క పాఠశాలలో పర్యావరణ పరిరక్షణ పై ఇలాంటి కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రకృతిని ప్రేమించడం, కలిసి జీవించటం జీవన విధానంలో భాగం చేసుకోవాలన్నారు. భావితరాలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన భవిష్యత్తును అందించడం, పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా, ప్రకృతిలోని అన్ని ప్రాణులను రక్షించుకోవటం మనందరి బాధ్యత అని, ప్రకృతి పరిరక్షణకు స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఉద్యమస్ఫూర్తితో ముందుకు సాగాలి అని అన్నారు. విద్యార్థులు ప్రతి ఒక్కరూ ఐదు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించి అధిక మొత్తంలో నిధులు కేటాయించాలని కోరారు .ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట తహసిల్దార్ విజయసాగర్, మున్సిపాలిటీ కమీషనర్ ఇమ్మడి సుధీర్ కుమార్, ఎస్సై భూక్యా చందర్, గ్రేటర్ వరంగల్ మాజీ డిప్యూటీ మేయర్ కక్కె సారయ్య, మల్లీఖార్జున స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ సిలువేరు కుమారస్వామి, ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ సునీల్ కుమార్, ఆల్ ఫోర్స్ పాఠశాల ప్రిన్సిపల్ సింహాద్రి, వేణు, చైతన్య కళా సంస్థ సభ్యులు వల్లందాస్ లక్ష్మణ్, కరిమిల్ల సంపత్ రావు, భూషబోయిన సంపత్ యాదవ్, ప్రభాకర్, ప్రవీణ్, విక్రమ్, కుమారస్వామి, రాజు, కుమార్, శివ, కనకయ్య, రమేష్, చిట్టి, చందు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ఉపయోగించుకోండి: ఎంపీడీఓ శ్రీనివాస్ రావు

**మహాముత్తారం,మార్చి, 26 (ప్రజాజ్యోతి):** రాజీవ్ యువ వికాస్ - 2025 పథకాన్ని మండలంలోని నిరుద్యోగులు ఉపయోగించుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాస్ రావు అన్నారు. అన్ని కులాల వారికి స్వయం ఉపాధి కల్పించేందుకు 50000 రూపాయలకు 100% సబ్సిడీ రు:500001/- నుండి 100000/-90% సబ్సిడీ. 100001/- నుండి 200000/-80% సబ్సిడీ,200001/- నుండి 400000/-70% సబ్సిడీ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. మీ సేవలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. అన్ లైన్ దరఖాస్తు పత్రం ఆధార్ కార్డు పాన్ కార్డ్ రేషన్ కార్డ్ కుల ధృవీకరణ పత్రం ఆదాయ ధ్రువీకరణ పత్రం పాస్ ఫోటోలు 3 లతో కలిపి 3 సెట్స్ మండల పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు ప్రకటనలో తెలిపారు.

## గో సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**-తెలంగాణ గోసేవ విభాగం ఇంచార్జ్ జగన్మోహన్ చారి**

**గణపురం,మార్చి, 26(ప్రజాజ్యోతి):** కోటగుళ్ళ గోశాల సందర్శన గో సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని తెలంగాణ గోసేవ విభాగం ఇంచార్జ్ జగన్మోహన్ చారి భూపాలపల్లి, ములుగు గో సేవ ఇంచార్జ్ బెల్లపుకొండ సదాశివరెడ్డి లు అన్నారు. బుధవారం కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ ప్రాంగణంలోని గోశాలను వారు సందర్శించారు. గోశాల నిర్వహణను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోసంరక్షణలో భాగంగా మండలంలోని పరుశురాంపల్లి రైతులతో సమావేశం నిర్వహించిన కోటగుళ్ళ గోశాలను సందర్శించడం జరిగిందన్నారు. మానవాళికి ఎంతో మేలు చేసే గోవులను ప్రతి ఇంటిలోనూ బాధ్యతగా పెంచాలన్నారు. ముఖ్యంగా గోవులు కబేలాలకు తరలకుండా అక్రమ రవాణాను నియంత్రించాలన్నారు. ప్రతి గ్రామంలో గోరక్షక బృందాలను తయారు చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గో సంరక్షణపై గ్రామ గ్రామాన విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. కోటగుళ్ళ గోశాల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. వారి వెంట రైతు తిరుపతి రెడ్డి తదితరులు ఉన్నారు.



## కులవృత్తుల మనుగడకై పాటుపడాలి



**చిట్యాలమార్చి, 26(ప్రజాజ్యోతి):** కులవృత్తుల మనుబడకై పాటుపడాలని నాయి బ్రాహ్మణులు మండల వ్యాప్తంగా బందును పాటించారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణులు మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని మంజూరు నగర్ లో కార్పొరేట్ సెలూన్ ఏర్పాటును నిలిపివేయాలని కులవృత్తుల మనుగడ కొనసాగాలని జిల్లా సంఘం పిలుపు మేరకు మండల వ్యాప్తంగా అన్ని సెలూన్ షాప్ లు బందు పాటించి మద్దతు తెలిపినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణు లు మేడిపెల్లి శ్రీనివాస్ ,తూముల సంజీవ్ మాదాసు నాగరాజు దేవేందర్ తూముల శైలెందర్ రాజు కుమార్ మేడిపెల్లి రమేష్ మురహరి భాను చందర్ భూపతి సూత్రపు శివాజీ నాగవంశి భాస్కర్ ఓదెల రాజేష్ రాజు తిరుపతి సంతపురి మహేష్ రవితేజ కొమ్మురయ్య రాకేష్ మహేష్ రాములు తదితరు లు పాల్గొన్నారు.

## తొర్రూర్ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**తొర్రూరు, మార్చి, 26(ప్రజాజ్యోతి):** తొర్రూరు బార్ అసోసియేషన్ (న్యాయవాదుల సంఘం) నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి అధ్యక్షునిగా అలినేని ముకుందరావు, జనరల్ సెక్రటరీగా మైలపాక అశోక్, ఉపాధ్యక్షుడిగా ఆర్కే ఘనపురం, జాయింట్ సెక్రటరీగా మిడతపల్లి ఎల్లేష్, ట్రెసరర్ గా నాగరాజు మాదగాని, స్పోర్ట్స్ ,కల్చరల్ సెక్రటరీగా పల్లవి, ఈ సీ మెంబర్లుగా బాషిపంగు వెంకటేశ్వర్లు, జెల్లా భాస్కర్, ల విజయ ఎన్నికైనట్లు ఎలక్షన్ అధికారులు బండపల్లి వెంకన్న, సైదులు తొనుకునూరి ప్రకటించారు. తమ ఎన్నికకు సహకరించిన అసోసియేషన్ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపిన నూతన కార్యవర్గం, న్యాయవాదుల విలువలు కాపాడుతూ, తమ సంక్షేమం, కక్షిదారుల సేవల కొరకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల లో విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన




**రాయపర్తి ,మార్చి, 26(ప్రజాజ్యోతి):** రాయపర్తి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో బుధవారం ఆర్థిక అక్షరాస్యతపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమినెంట్ ఎక్స్పర్ట్స్ టాక్స్ లో భాగంగా ఉదయం వెలాంగణి,లాయర్ మోటివేషన్ స్పీకర్ స్ఫూర్తి దాయకమైన ఉపన్యాసం ఇవ్వడం జరిగింది. విద్యార్థులు తమ జీవితంలో సాధించవలసిన లక్ష్యాల గురించి వివరించడం జరిగింది. భారతీయ చట్టంలోని కొన్ని సెక్షన్స్ మరియు వాటి ఉపయోగాలని విద్యార్థులకి వివరించడం జరిగింది. మోటివేషన్ స్పీకర్ ను ప్రిన్సిపాల్ సరిత ,ఉపాధ్యాయ బృందం ఘనంగా శాలువాతో సత్కరించడం జరిగింది. మధ్యాహ్నం కమలాకర్ ఎస్బిఐ, రాయపర్తి ఫైనాన్షియల్ లిటరసీలో(ఆర్థిక అక్షరాస్యతలో) భాగంగా విద్యార్థులకి బ్యాంకింగ్ కి సంబంధించిన వివిధ అంశాల గురించి వివరించడం జరిగింది. సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. కమలాకర్ నీ పాఠశాల ప్రిన్సిపాల్ సరిత మరియు ఉపాధ్యాయ బృందం శాలువాతో సత్కరించడం జరిగింది.

## బిజెపి రాష్ట్ర నాయకుడిని పరామర్శించిన రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మూర్తినేని ధర్మారావు మాజీ ఎమ్మెల్యే



**గణపురం,మార్చి, 26(ప్రజాజ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఘనపూర్ మండల కేంద్రం లో భారతీయ జనతా పార్టీ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నే మొగిలి గారి మాతృ మూర్తి దుర్గమ్మ ఇటీవల కాలం అనారోగ్యంతో మరణించగా బుధవారం వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరమర్శించిన రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మెన్ మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు భూపాలపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు ఏడు నూతుల నిషిదర్ రెడ్డి గణపురం మండల బిజెపి అధ్యక్షులు ఊర నవీన్ రావు రాష్ట్ర నాయకులు మార్టిన్ లూథర్ మధు ప్రభాకర్ బిజేవైఎమ్ రాష్ట్ర కళాశాల కన్వీనర్ మంద మహేష్ నాయకులు పున్నం చందర్ భద్రయ్య,రాకేష్ రెడ్డి,నరేందర్,సాయి,రాజశేఖర్,గాలిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## గణపురం పట్టాభి రామచంద్ర స్వామి ఆలయనికి నగదు అందించిన శ్రీ నారాయణ హై స్కూల్ యాజమాన్యం



**గణపురం ,మార్చి, 26(ప్రజాజ్యోతి):** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధి కొరకు గణపురం మండల కేంద్రంలోని శ్రీ నారాయణ హైస్కూల్ నిర్వహకులు రామాలయాన్ని మరింత అభివృద్ధి చేయుటకు 11.116 రూపాయలను ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ కి అందజేయడం జరిగింది అదేవిధంగా నారాయణ హై స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మా స్కూల్ విద్యార్థిని విద్యార్థులు మంచి మార్కులతో మొదటి ర్యాంకు సాధించాలని సీతారాముల స్వామివారి ని కోరుకుంటూ ప్రతి సంవత్సరం ఆలయ అభివృద్ధికి మా వంతు సహకారాలు అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గుంజేడు ముసలమ్మ ఆలయ హుండీ లెక్కింపు



**కొత్తగూడ ,మార్చి, 26(ప్రజాజ్యోతి):** కొత్తగూడ మండలం లోని గుంజేడు ముసలమ్మ దేవాలయం వద్ద బుధవారం రోజున హుండీ లెక్కింపు ను శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సేవా ట్రస్ట్ సేవకులు మహబూబాబాద్ వారిచే గుంజేడు ముసలమ్మా ఆలయ దేవాలయ శాఖ అధికారి శేషగిరి ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు ప్రారంభించారు భక్తులు అమ్మవారికి సమర్పించిన కానుకలు లెక్కించగా 2025 సంవత్సరం గాను రూ. 3,22716/- వచ్చాయని ఆలయ ఈవో శేషగిరి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పూజారులు తోలేం వెంకటేశ్వర్లు, చిన్న నర్సయ్య, వెంకన్న బట్టు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ పగడాలకు నివాళిగా క్యాండిల్ లైట్ ప్రదర్శన



**మహాముత్తారం,మార్చి, 26(ప్రజాజ్యోతి):** కాటారం డివిజన్ పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ ఆధ్వర్యంలో సబ్ డివిజన్ పాస్టర్లు మరియు క్రైస్తవ విశ్వాసులు కలిసి ఇటీవల అనుమానాస్పద రీతిలో మృతి చెందిన పాస్టర్ ప్రవీణ్ పగడాలకు నివాళిగా గారేపల్లి అంబేద్కర్ చౌక్ వద్ద క్యాండిల్ లైట్ ప్రదర్శన చేసారు. ఈ సందర్భంగా కాటారం డివిజన్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్ డేవిడ్ మార్క్ మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ మృతి క్రైస్తవులకు తీరని లోటని విచారం వ్యక్తంచేశారు. వారి మరణం చుట్టూ ఉన్న అనుమానాలను ప్రభుత్వం వారు వెంటనే విచారణ చేసి దీని వెనుక ఎవరైనా సంఘ విద్రోహ శక్తులు ఉంటే వారిని కఠినంగా శిక్షించి క్రైస్తవులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పాస్టర్ కమిటీ సభ్యులు పాస్టర్లు డేవిడ్ మార్క్, బన్సిలాల్,ప్రకాష్,ఐజాక్,జీవరతన్నం,దానియేలు,బ్రదర్ ప్రభుదాస్ మరియు ఆయా మండలాల పాస్టర్ల కమిటీ ప్రేసిడెంట్లు సబ్ డివిజన్ పాస్టర్లు మరియు క్రైస్తవులు పాల్గొన్నారు.

## పాలకుల వినాశనకర విధానాలతో ఆర్థిక సంక్షోభంలో రైతులు

పంటల కనీస మద్దతు ధర చట్టంకై పోరాటాలను ఉధృతం చేయాలి
ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలి
ప్రకృతి వైపరీత్యాలతో పంటలు కోల్పోయిన రైతులకు ఎకరాకు కనీసం 20 వేల రూ.లు అందించాలి
ఏప్రిల్ 7 8 తేదీల్లో జలంధర్ లో ఏఐకేఎఫ్ జాతీయ సమావేశాలు
రైతులపై నిర్బంధాన్ని నిరసిస్తూ ఈనెల 28న ఎస్కేఎం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రాల్లో నిరసనలు
ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్




**నర్సంపేట,మార్చి, 26(ప్రజాజ్యోతి):** పాలకుల వినాశకర విధానాలతో రైతులు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయి అనేక అవస్థలు పడుతున్నారని అఖిలభారత రైతు సమైక్య ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. రైతుల పంటల ఉత్పత్తి ఖర్చులు తగ్గించి కనీస మద్దతు ధర చట్టాన్ని సాధించేందుకు రాజకీయాలకు అ- తీతంగా రైతాంగ ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈరోజు అఖిల భారత రైతు సమాఖ్య ఏఐకేఎఫ్ రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ ఎన్ రెడ్డి హంసారెడ్డి అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా రైతాంగ అమరులకు నివాళి అర్పించారు. అనంతరం ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉత్పత్తిలో ప్రధాన భూమిక పోషించే వ్యవసాయరంగాన్ని రైతులను దివాలా తీయించే విధంగా విధానాలను రూపొందిస్తూ కార్పోరేట్ పెట్టుబడుదారు శక్తులకు ఊడిగం చేస్తున్నదని ఈ క్రమంలో పంటల ఉత్పత్తి ఖర్చులను పెంచి మార్కెట్ వ్యవస్థను పూర్తిగా వ్యాపారులకు మధ్య దళారులకు వదిలివేసిందని ప్రభుత్వ జోక్యం లేకుండా చేసేందుకు కుట్ర పన్నుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సందర్భంగా పంటలకు బోనస్ ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి దాటవేయడం సరికాదన్నారు. రైతుల పంటలకు స్వామినాథన్ కమిషన్ సిఫార్సులకు అనుగుణంగా మద్దతు ధర నిర్ణయిస్తామని రుణమాఫీ చేస్తామని సమగ్ర పంటల బీమా రైతు బీమా వర్తింప చేస్తామని చెప్పి ఆచరణలో విస్మరించడం సిగ్గుచేటు అన్నారు పైగా ఢిల్లీ పంజాబ్ సరిహద్దుల్లో రైతులు శాంతియుతంగా తమ హక్కుల కోసం పోరాడుతుంటే నిర్బంధం ప్రయోగించి కేసులు పెట్టి జైల్లో పంపడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతాంగాన్ని రక్షించే విధంగా చట్టాల రూపొందించి రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకొని తమ చిత్తశుద్ధిని చాటుకోవాలని డిమాండ్ చేసుకోవారు. ఈ క్రమంలో ఏప్రిల్ 7 8 తేదీలలో ఏఐకేఎఫ్ జాతీయ సమావేశాలు పంజాబ్ రాష్ట్రంలోని జలంధర్లో జరుగుతున్నాయని భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ రూపొందిస్తామని తెలిపారు. రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాలతో వేలాదికరాల్లో రైతులు పంటలు కోల్పోయిన ప్రభుత్వం స్పందించకపోవడం సరైన చర్య కాదని ఇప్పటికైనా తక్షణమే కనీసం ఎకరాకు 20వేల రూపాయలు చొప్పున పరిహారం అందించి రైతు నాదుకోవాలని డిమాండ్ చేశారు. అట్లాగే ఎస్కేఎం ఆధ్వర్యంలో ఈనెల 28న రైతు ఉద్యమంపై నిర్బంధాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసనలు తెలియజేయాలని పిలుపునిచ్చారు. సంఘ నిర్మాణాన్ని బలోపేతం చేసేందుకు రైతాంగానికి చైతన్య పరిచేందుకు కార్యకర్తలు శక్తివంతంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వల్లేపు ఉపేందర్ రెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గోనే కుమారస్వామి రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుండెబోయిన చంద్రయ్య జి ప్రభాకర్ రెడ్డి ఏం మానయ్య కుసుంబ బాబూరావు మహమ్మద్ ఇస్మాయిల్ నాగెల్లి కొమరయ్య సింగతి మల్లికార్జున్ వక్కల కిషన్ కుర్ర రవీందర్ గౌడ్ తదితర రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యతోపాటు వృత్తి విద్యలు నేర్పాలి



**-ప్రిన్సిపాల్ టి.జీవన్ కుమార్**

**మరిపెడ,,మార్చి, 26(ప్రజాజ్యోతి):** మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో మంగళవారం నాడు టైలరింగ్ లో సర్టిఫికేట్ కోర్సు లు ప్రిన్సిపాల్ జీవన్ కుమార్ ప్రారంభించారు. కళాశాలలో టైలరింగ్ లో సర్టిఫికెట్ కోర్స్ ప్రారంభించ డానికి అవసరమైన కుట్టు మిషను పరిష సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సమకూర్చడం హర్షనీయమని ట్రస్టు నిర్వాహకులు విశ్రాంతి ఉపాధ్యాయులు పరిషపుల ల్యయ్య సేవలు అభినందనీయం అని ప్రిన్సిపాల్ జీవన్ కుమార్ అన్నారు. టైలరింగ్ అనేది ఎల్లవేళలా డిమాండ్ ఉన్న కోర్సు అని దీనిని సద్వినియోగం చేసుకోవాలని మహిళా సాధికారత విభాగం కన్వీనర్ ఇందిరా కోరారు. ప్రతిభావ ంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు కావలసిన చేయూత ట్రస్టు చేస్తున్నట్లు పరిష సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత విభాగం సభ్యులు వరలక్ష్మి మేఘమాల కొట్టు శిక్షణ రిసోర్స్ పర్సన్ భాగ్యశ్రీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ జి వెంకయ్య కోర్స్ కోఆర్డినేటర్ సుబ్రహ్మణ్యం అధ్యాపకులు రమణ నన్ను ఎప్పుడు అడిగినా సేత్రా ఫ్రాం సురేందర్ రెడ్డి,వెంకన్న,లక్ష్మరవి యాకూబ్ ,నరసయ్య,రమ,కొమరయ్య, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర జేఏసి ఓబిసి చైర్మన్ కలిసిన గణపురం మండల నాయకులు



**గణపురం ,మార్చి, 26(ప్రజాజ్యోతి):** హైదరాబాదులో నూతనంగా నియమించబడ్డ ఓబిసి జేఏసీ తెలంగాణ రాష్ట్ర జేఏసీ చైర్మన్ గా ఎన్నిక అయినా సుధాగాని హరిశంకర్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ పార్లమెంటరీ నియోజకవర్గ ఓబిసి జేఏసీ ఇంచార్జ్ పెండెల సంపత్ భూపాలపల్లి జయశంకర్ జిల్లా ఓబీసీ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు గండు రమేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు బానోత్ మధుకర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా భవిష్యత్తులో బీసీలు రాజ్యాధికారం సాధించే క్రమంలో అనుసరించాల్సిన వ్యూహాల గురించి అదే విధంగా ఇడబ్ల్యూఎస్ గురించి చర్చించడం జరిగింది బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తో సహా పలు విషయాలపై చర్చించడం జరిగింది . నూతనంగా నియమించ బడ్డ రాష్ట్ర చైర్మన్ ని శాలువాతో సన్మానించడం జరిగింది.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పర్వదినం

## కాట్రపల్లి గ్రామంలో ముస్లింలకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దావత్ ఏ ఇఫ్తార్ విందు

**రాయపర్తి ,మార్చి, 26(ప్రజాజ్యోతి):** మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి అన్నారు.రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామంలో రంజాన్ పండుగ ఉపవాస దిక్ష ల సందర్భంగా స్థానిక ముస్లిం సోదరులకు ఎస్ .ఆర్. ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దావత్ ఏ – ఇఫ్తార్ ను ఏర్పాటు చేసి, ముస్లిం సోదరుల కు శుభాకాంక్షలు తెలిపిన ఎస్ .ఆర్ .ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొని కార్యక్రమన్ని ప్రారంభించిన రాయపర్తి మండల మాజీ ఎం.పీ.పీ జినుగు అనిమి రెడ్డి, ఎస్. ఆర్. ఆర్ .ఫౌండేషన్ అధికార ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి,రాయపర్తి బి.అర్.ఏస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్ మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, అశ్రఫ్ పాషా, ఎల్లస్వామి, మోహినొద్దీన్గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండీ అన్వార్, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా దూడపంగు శ్రీనివాసరావు

**- అధికార ప్రతినిధిగా చికుర్తి రవీందర్**





**గార్ల,,మార్చి, 26 (ప్రజాజ్యోతి):** గార్ల మండల కేంద్రం అంబేద్కర్ భవన్ లో గార్ల బయ్యారం ఇంఛార్జి గంట శ్రీనివాస్ అధ్యక్షతన గార్ల మండల ఎమ్మార్పీఎస్ నూతన నూతన కమిటీ ఎన్నిక కొరకు సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథి గా ఎమ్మార్పీఎస్ మహబూబాబాద్ జిల్లా ఇంఛార్జి జాతీయ కార్యదర్శి గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ హాజరైనారు. గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ మాట్లాడుతూ 30 సంవత్సరాలు శ్రీ మందకృష్ణ మాదిగ పోరాటం వలనే ఈరోజు వర్గీకరణ సాధ్యమైందని దళిత జాతి సూర్యుడుగా వెలుగొందుతున్నారని ఎస్సీ వర్గీకరణ అనేది కేవలం మందకృష్ణ మాదిగ ద్వారానే సాధ్యమైందని పేర్కొన్నారు.అలాగే మాదిగ యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా మాదిగ వాడలలో అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఎస్సీ వర్గీకరణ అయినందువల్ల ఎవరైతే మాదిగ బిడ్డలు ఉన్నారో బాగా చదువుకోవాలని సూచించారు గార్ల మండలంలో ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు ఈ యొక్క సమావేశం లో నూతన కమిటీలో గార్ల మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా దూడపంగు శ్రీనివాసరావు అధికార ప్రతినిధిగా చీకుర్తీ రవీందర్, ఉపాధ్యక్షుడిగా బాం పంగు జయరాజు,ఇరుగు వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా తిప్పారపు హనుమంతరా వు,కోశాది కారిగా ఇమ్మడి వెంకన్న,సలహాదారు పుల్లూరు వేంకటేశ్వర్లు ను ఏకగ్రీవం గా ఎన్నుకోవటం జరిగింది.కమిటీ సభ్యులు గా జిల్లపెల్లి వేంకటేశ్వర్లు మాదిగ,పలిమెల రాజేష్, పంగ రాకేష్,చెరుకుపల్లి శశి,ఇరుగు వివేక్ నియమించటం జరిగింది.ఈ కార్యక్రమం లో గార్ల ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు గద్దపాటి నరసింహారావు,పట్టణ కార్యదర్శి వడ్డేపల్లి మహేష్,గిరివర్మ,చైతన్య, శ్రీకాంత్,నాగ రాజు, బిట్టు,తదితరులు పాల్గొన్నారు.

# కోగిల్వాయి శ్రీ చంద్రగిరి చెన్నకేశవ స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు..



**దామెర, మార్చి 26 (ప్రజాజ్యోతి):** దామెర మండలం కోగిల్వాయి శ్రీ చంద్రగిరి చెన్నకేశవ స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. బుధవారం భక్తులు పెద్ద మొత్తంలో వచ్చి స్వామివారి దర్శించుకు న్నారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 12 న ఘనంగా ప్రారంభమయ్యాయి . ఈ సందర్భంగా 14 న శుక్రవారం చంద్రగిరి గుట్టపై శ్రీదేవి , భూదేవి సమేత చెన్నకేశవస్వామి వారికి కల్యాణోత్సవం నిర్వహించారు. ఇందులో భాగంగా బుధవారం ఆలయ ప్రధానార్చకులు వెంకటజోగాచార్యుల వేద మం త్రాల నడుమ స్వామి వారికి ఉదయం ప్రాతఃకాల ప్రత్యేక పూజాధికాలను నిర్వహించారు. దేవాలయం పక్కనే ఉన్న కోనేరులో భక్తులు పుణ్య స్నానాలను ఆచరించి, ధ్వజ స్థంభం వద్ద ప్రదక్షిణలు చేశారు. పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దీంతో కోగిల్వాయి గ్రామం నుంచి కాకుండా చుట్టూ ఉన్న ప్రాంతాల నుంచి జాతరకు భక్తులు పోటెత్తారు. ఈ కార్యక్రమంలో జాతర నిర్వహణా కమిటీ చైర్మన్ జంగిలి చందర్ , వైస్ చైర్మన్ పెనుకుల ప్రదీప్ తో పాటు మాజీ చైర్మన్ గుండా సురేష్, మాజీ వైస్ చైర్మన్ పాలకుర్తి అశోక్, జంగిలి వేణు, తదితరులు పాల్గొని, భక్తులకు విశిష్ఠ సేవలను అందించారు.

# పోరాటాలకు స్ఫూర్తి చాకలి ఐలమ్మ

**- బడుగు బలహీన వర్గాలకు ఐలమ్మ చరిత్ర తెలపాలి**

**- ప్రముఖ జర్నలిస్టు పాశం యాదగిరి**

**పాలకుర్తి, మార్చి, 26(ప్రజాజ్యోతి):** పోరాటాల కు స్ఫూర్తి చాకలి( చిట్యాల) ఐలమ్మ అంటేనే పోరాట స్ఫూర్తిని, బడుగు బలహీన వర్గాలకు ఐలమ్మ చరిత్ర తెలపాలని సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి అన్నారు. బుధవారం నియోజకవర్గ కేంద్రంలో ఐలమ్మ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి, ఆమె పై రూపొందించిన డాక్యు మెంటరీని చిత్రీకరించారు. ఏప్రిల్ 2వ తేదిన చాకలి ఐలమ్మ మహిళా యూని వర్సిటీ లో కాంస్య విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాశం వారు మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగ పోరాటంలో ఐలమ్మ పోరాటం ఆదర్శంని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో బహుజనులు పెద్ద ఎత్తున ఉద్యమంలో భాగస్వామ్యం కావటానికి ఆమెనే స్ఫూర్తి. ఉద్యమ పోరాటాల్లో మహిళల పాత్ర అసమానమైనదిని చాటి చెప్పిన యోధురాలు ఐలమ్మను స్మరించుకోవటం గొప్ప అవకాశంని అన్నారు. ఐలమ్మ పోరాట ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వ పాలన సాగాలని డిమాండ్ చేశారు. బడుగులు, బలహీన వర్గాలకు ఐలమ్మ చరిత్రను తెలపాలని, చిట్యాల ఐలమ్మ పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు తెలవాలని, ఐలమ్మ జీవిత చరిత్రను పాఠశాల విద్యలో పాఠ్యాంశంగా చేర్చారని తెలిపారు. ఐలమ్మ విగ్రహా లను ప్రతి గ్రామాల్లో ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆమె జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తూ ఆమె ఆశయలను కొనసాగించ టమే మనమిచ్చే ఘన నివాళి ని పాశం యాదగిరి అన్నారు. ఈ కార్య క్రమంలో డాక్యు మెంటరీ నిర్మాత డా.రవికాంత్, దర్శకురాలు డా. సంధ్య డా.రాపోలు సత్యనారాయణ, మార్గం లక్ష్మీ నారాయణ, మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్ రావు, మాచర్ల సారయ్య, గుమ్మడి రాజుల సాంబయ్య, గూడూరు లెనిన్, మార్గం సాయి సందీప్ తేజ, ఈదునూరి మదార్, సంగి వెంకన్న యాదవ్, చాకలి ఐలమ్మ కుటుంబ సభ్యులు చిట్యాల యాకయ్య, సంపత్, శ్వేత, కొండయ్య, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# విధి నిర్వహణలో మచ్చలేని మనిషి సంతోషమ్మ

**-పదవీ విరమణ సభలో తాహాసిల్దార్ సైదులు**



**మరిపెడ,మార్చి, 26(ప్రజాజ్యోతి):** మరిపెడ తహసిల్దార్ కార్యాలయంలో అటెండర్ గా పనిచేసిన సంతోషమ్మ విధినిర్వహణలో మచ్చలేని మనిషిగా ఉన్నారని ఆమె పదవి విరమణ పొందుతున్న సందర్భంగా బాధగా ఉన్న ఉద్యోగరీత్యా పదవీ విరమణ పొందక తప్పదని మరిపెడ తహసిల్దార్ డి సైదులు అన్నారు.బుధవారం అటెండర్ బేతమల్ల సంతోషమ్మ పదవి విరమణ ఫంక్షన్ తాహసిల్దార్ కార్యాలయం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెను శాలువతో ఘనంగా సత్కరించి సన్మానించి పూల బొకె అందించారు.తన భర్త చనిపోయిన తర్వాత తర్వాత ఉద్యోగంలో చేరిన సంతోషమ్మ వివిధ మండలాలలో సేవలందించారని తెలిపారు.ఆమె క్రమశిక్షణ, చైతన్యం పిల్లలని కాకుండా మా కార్యాలయంలో సిబ్బంది సైతం ఆమెను చూసి నేర్చుకున్నారన్నారు. సంతోషమ్మ జీవితం సంతోషంగా గడవాలని కోరుకుంటూన్న అన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం కార్పొరేటర్ క్లైమేట్, మరిపెడ డిప్యూటీ తహసిల్దార్ సుచిత్ర,ఆర్ ఐ ఆర్.శరత్ చంద్ర,రిటైర్డ్ ఉద్యోగులు మాణిక్యం, వివేకానంద,కార్యాలయం సిబ్బంది, కుటుంబ సభ్యులు, సంతోషమను ఘనంగా ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ఉన్నారు.

# వన్ టైం సెటిల్మెంట్ ను సద్వినియోగం చేసుకోండి



**వరంగల్ సిటీ,,మార్చి, 26(ప్రజాజ్యోతి):** వన్ టైం సెటిల్మెంట్(ఓటిఎస్) స్కీమ్ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకొని పన్నుపై 90శాతం వడ్డీ మాఫీ పొందాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే బుధవారం నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరంనకు చెందిన ఆస్తి పన్ను బకాయిల మొత్తాన్ని చెల్లిస్తే, ఆస్తి పన్నుపై 90శాతం పేరుకుపోయిన బకాయి వడ్డీని మాఫీ చేస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2025 మార్చి 31 వరకు వడ్డీ/పెనాల్టీలతో సహా మొత్తం ఆస్తి పన్ను బకాయిలను ఒకేసారి చెల్లించిన పన్ను చెల్లింపుదారులకు సంబంధించి, బకాయిలపై 90శాతం వడ్డీ/పెనాల్టీలను మాఫీ చేయడం జరుగుతుందని, ఇదివరకే పన్నులు చెల్లించిన వారికి భవిష్యత్తు చెల్లింపులతో సర్దుబాటు చేయాలని కూడా ఉత్త ర్వుల్లో పేర్కొనడం జరిగిందని, ఈ సువర్ణావకాశం కేవలం 4 రోజులు మాత్రమే వర్తి స్తుందని, ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



**మహాముత్తారం,మార్చి, 26 (ప్రజాజ్యోతి):** ముత్తారం సబ్ స్టేషనులో నూతన బ్రేకర్ పనుల దృష్ట్యా ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో ఆంతరాయం కలుగనున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు.ములుగుపల్లి వజినపల్లి పొలారం ఉట్లపల్లి దుంపిళ్లపల్లి ముత్తారం కొనంపెట పొలంపల్లి కొర్లకుంట మదారం యత్నారం సింగంపల్లి యమనపల్లి జీలపల్లి గ్రామాలలో అంతరాయం కలుగుతుందని తెలిపారు. సంబంధిత గ్రామాల ప్రజలు సహకరించాలని విద్యుత్ అధికారులు కోరారు.

## వికాస తరంగిణి ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం



**పరకాల, మార్చి, 26(ప్రజాజ్యోతి):**
వికాస తరంగిణి ఆధ్వర్యంలో పరకాల మండల రైతులు ,ప్రజలు ఉచిత పశు వైద్య శిబిరం ను సద్వినియోగం చేసుకోవాలని రిటైర్డ్ పశు సంవర్తన శాఖ జాయింట్ డైరెక్టర్ చాడ సుభాష్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని పశు వైద్య ఆసుపత్రి లో వికాస తరంగిణి జిల్లా ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం నిర్వహించగా ముఖ్య అతిథిగా రిటైర్డ్ పశుసంవర్తన శాఖ జాయింట్ డైరెక్టర్ చాడ సుభాష్ రెడ్డి పాల్గొన్నారు .శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి ఆశీస్సులతో ఆసుపత్రి ఆవరణంలో గోపూజ నిర్వహించి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. మాట్లాడుతూ వికాస తరంగణి ఆధ్వర్యంలో పశుసంవర్తన శాఖ అధికారుల సహకారంతో ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఉచిత వైద్య శిబిరం నిర్వహించి మందులు అందిస్తామని వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. శుభ్రంగా 60 పశువులకు వైద్యం నిర్వహించారు. పశు సంవర్తన శాఖ అధికారులు డాక్టర్ విజయభాస్కర్, సహాయ సంచాలకులు డాక్టర్ పి శ్రీనివాస్ పరకాల మున్సిపల్ ,కమిషనర్ సి హెచ్ వెంకటేశ్ డాక్టర్ బి వినయ్ ,డాక్టర్ శ్రీరామ్ ,ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు ,వికాస తరంగిణి సభ్యులు దయాకర్ రెడ్డి ,రామచంద్రారెడ్డి ,పశువుల మందుల షాపు నిర్వాహకులు కిషోర్ ,కోటి ,కుమారస్వామి ,సిబ్బంది పాల్గొన్నారు.

## కోటగుళ్లలో బిజెపి నేతల పూజలు



**గణపురం ,మార్చి, 26(ప్రజాజ్యోతి):**
కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో బుధవారం బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడు నూతల నిశిధర్ రెడ్డి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో, గణపురం బిజెపి మండల శాఖ అధ్యక్షులు ఊర నవీన్ రావు,బీజేవైఎం కళాశాలల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్,బిజెపి దళిత మోర్చా రాష్ట్ర నాయకులు దుప్పటి భద్రయ్య, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గాలి, బిజెపి సీనియర్ నాయకులు సోమ దామోదర్ మండల నాయకులు బుక్యా హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం: ఎంఈఓ కళావతి



**దేవరుప్పుల మార్చి 26, (ప్రజాజ్యోతి):–**
మండలంలోని మాదాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలో కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాతలు, వినయ్ తుమ్మలపల్లి గారి మాతృమూర్తి పద్మజాదేవి జ్ఞాపకార్థం, ఏర్పాటు చేసిన ప్యూరిఫైడ్ మినరల్ వాటర్ ప్లాంట్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామ యూత్ సభ్యులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన, మండల విద్యాధికారి కళావతి, మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు, విద్యార్థులకు సురక్షితమైన త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో, ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మండలంలోని, పాఠశాలలలో వాటర్ ప్లాంట్ లు ఏర్పాటుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్, స్కూల్ కాంప్లెక్స్, హెచ్ ఎం విష్ణు, హెచ్ఎంలు లలిత, రమేష్, మార్పు సొసైటీ జిల్లా అడిషనల్ కో ఆర్డినేటర్ తోడేటి అంజనేయులు, గ్రామ యూత్ అధ్యక్షులు వర్రె సతీష్, శ్రీనివాస్, నరేష్, పాఠశాల ఉపాధ్యాయులు, సుర్జిత్, మాధవి, సత్తయ్య, అంగన్వాడి టీచర్లు, పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్

**నర్సంపేట,మార్చి, 26 (ప్రజాజ్యోతి):**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు, పరిశీలించారు. నల్లబెల్లి మండలంలోని రామతీర్థం గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఏర్పాటు చేసిన భూమి పూజలో జిల్లా కలెక్టర్ పాల్గొని ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని కోరారు. మార్చి 31లోపు బేస్మెంట్ లెవెల్ పూర్తి చేసుకున్నట్లయితే లక్ష రూపాయలు లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అధికారులు లబ్ధిదారుల తో మాట్లాడి పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి నేరుగా తీసుకురావాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా క్యాప్చర్ చేసి జియో ట్యాగింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించి పకడ్బందీగా నిర్వహించాలన్నారు. వేసవికాలం రావడంతో గ్రామాల్లో మంచినీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. అవసరమైతే వ్యవసాయ బావులను అద్దెకు తీసుకొని మంచి నీటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. అనంతరం కలెక్టర్ మండలం లోని నరకపేట లోని మిషన్ భగీరథ పంప్ సెట్ ను పరిశీలించారు. ఈ కార్యక్ర మంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఇందిరమ్మ హౌసెస్ పిడి గణపతి, తహసీల్దార్ ఉప్పు కృష్ణ, ఎంపీడీఓ నరసింహమూర్తి,మిషన్ భగీరథ ఏ. ఇ,ఏపీఓ వెంకటనారాయణ, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



# అధిక దిగుబడుతోనే రైతుల జీవితాలు వెలుగుతాయి..!

**బాయర్ డికాల్బ్ మొక్కజొన్న అధిక దిగుబడిపై హర్షం..!**
**రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు వెల్లడి**



**హనుమకొండ ప్రతినిధి మార్చ్ 26 (ప్రజాజ్యోతి):**
రైతును రాజును చేసేందుకు కేసీఆర్ ప్రభుత్వమే అహర్నిశలు పనిచేసిందని, నేటి ప్రభుత్వం రైతులకు మాయమాటలు చెప్పి కాలం వెల్లదిస్తుందని, రైతులకు అండగా కేసీఆర్ ప్రభుత్వం నిలబడుతుం దని తెలంగాణ రాష్ట్ర రైతు విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం చెన్నారావుపేట మండలం కోనాపురం గ్రామంలో బాయర్ కంపెనీ డికాల్బ్ 9217 మొక్కజొన్న కంకుల ప్రదర్శన క్షేత్రాన్ని సందర్శించారు. ఆయన మాట్లాడుతూ..బాయర్ కంపెనీ మొక్కజొన్న ఉత్పత్తి అధికంగా ఉందని దిగుబడి ఆశించిన మేరకు వచ్చి రైతును లాభసాటిగా ముందుకు తీసుకు వెళుతుందన్నారు. వరంగల్ రీజినల్ మేనేజర్ అశోక్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. అందు బాటులో ఉన్న ఈ విత్తనాన్ని రైతులు వినియోగించుకోవాలని, ఇతర మొక్కజొన్న కంపెనీల రకాలతో పోలిస్తే ఇది మేలైన దాని అన్నారు, బాయర్ కంపెనీ ప్రతినిధులు మార్కెటింగ్ ఛాంపియన్ నారాయణరెడ్డి, వరంగల్ జిల్లా మేనేజర్లు సతీష్ మాట్లాడుతూ సన్నని బెండు పొడవాటి కంకి కలిగి ఉండి బెండు కొన వరకు గింజలు ఉండి రైతులకు సిరుల పంటను ఈ రకం అందిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ క్షేత్ర ప్రదర్శనకు 20 మంది డీలర్లు వివిధ గ్రామాల నుండి రైతులు అధిక సంఖ్యలో పాల్గొనడం సంతోషకరంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమర్షియల్ మేనేజర్ అశోక్ రెడ్డి వరంగల్ సిసిఎం సతీష్ పరకాల సిసిఎం శివేష్ పలువురు డీలర్లు డిస్ట్రిబ్యూటర్లు కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రోగులకు అందుబాటులో లేని వైద్యులు, సిబ్బంది పై కఠిన చర్యలు

**-జిల్లా వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జున్ రావు**



**పాలకుర్తి ,మార్చి, 26(ప్రజాజ్యోతి):**
మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అనంత రం జిల్లా వైద్యాధికారి మల్లికార్జున్ రావు మాట్లాడుతూ రోగులకు అందుబాటులో లేని వైద్యులు సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని,వైద్యులు, సిబ్బంది రోగులకు అందుబా టులో ఉండాలని తెలిపా రు.ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్య పెంచాలని, ప్రతి గర్భిణీ స్త్రీ ఇంటి వద్దకు వెళ్లి ప్రత్యేకంగా ఆరోగ్య సూచనలు అందించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని,ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లకుండా డెలివరీల సంఖ్య పెంచాలని తల్లి శిశువు మరణాలను తగ్గించాలని అన్నారు. కుక్క పాము తేలు కాటుకు మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. వేసవిలో ఎండ దెబ్బకు గురి కాకుండా ప్రతి సెంటర్ లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు మందులు అందుబాటు లో ఉండాలని ఆసుపత్రి సిబ్బందికి తెలిపారు. కేంద్రాలలో సిబ్బంది లేకుంటే నాకు సమాచారం ఇవ్వాలని, వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. పీహెచ్ సి ఇన్చార్జి డాక్టర్ సిద్ధార్థరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నివారణలో ఎల్కతుర్తి మండలానికి ప్రథమ స్థానం

**-కలెక్టర్ నుండి పురస్కారం అందుకున్న ఎల్కతుర్తి ఎంపీడీఓ విజయ్ కుమార్..**



**ఎల్కతుర్తి మార్చి 26 (ప్రజా జ్యోతి)**
క్షయ వ్యాధి నివారణలో ఎల్కతుర్తి మండలానికి పురస్కారం వచ్చిన సందర్భంగా ఎంపిడివో కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. ప్రోగ్రాం ఆఫీసర్ జిల్లా క్షయ వ్యాధి నివారణ స్థానిక పి ఎచ్ సి వైద్య అధికారి డా. శ్రీనాద్ ఆశ వర్కర్స్,ఎస్ ఎచ్ జి లు పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్ సహకారంతో అవగాహనా సదస్సులు ఫివరు సర్వేలు,టీబీ నివారణకు, వ్యాధులు నివారణకు క్యాంపుల నిర్వహన ద్వారా 2024 సం" గాను టీబీ (రహిత )గ్రామ పంచాయితీలుగా ఎల్కతుర్తి , సూరారం పంచాయితీ రాజ్ శాఖ వైద్య శాఖ కలిసి పరస్పర సహకారంతో చేస్తూ వ్యాధి రహిత మండలంగా ప్రథమ స్థానం వచ్చిందని యంపిడివో విజయ్ కుమార్.ప్రత్యేక అధికారి తెలిపారు. ఈ అవార్డు రావాడానికి సహకరించిన డి ఎమ్ ఎచ్ ఒ అప్పయ్య కి జిల్లా టీబి కంట్రోల్ అధికారి హిమ బిందు కి.డా. శ్రీనాథ్ కి. ఏ ఎన్ ఎమ్ ఆశ వర్కర్లకు పంక శ్రీనివాస్, స్వప్నా, సూరారం శానిటేషన్ సిబ్బందికి అభినందనలు తెలిపారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకై జై బాపు! జై భీమ్! జై సం విధాన్ అభియాన్

**-కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ నాయకులు సోద రామకృష్ణ**

**పరకాల, మార్చి, 26(ప్రజాజ్యోతి):** దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు జై భీమ్! జై బాపు! జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ తీసుకొచ్చారని కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ నాయకులు సోద రామకృష్ణ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ అధ్యక్షతన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం జై బాపు! జై భీమ్ !జై సం విధాన్ అభియాన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్టీ సమన్వయ కమిటీ నాయకులు సోద రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రతి నియోజక వర్గం పరిధిలోని మండల ,గ్రామస్థాయి వరకు క్షేత్రస్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లో బలంగా తీసుకెళాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు .బిజెపి కేంద్ర ప్రభుత్వం స్వాతంత్ర సమరయోధులను ,భారత రాజ్యాంగాన్ని ,మా హక్కులను అవమానపరిచే విధంగా ఉంద న్నారు .జై బాపు! జై భీమ్ !అభియాన్ అనే కార్యక్ర మాన్ని పట్టణంలోని 22 వార్డుల్లో ప్రతి గడపగడపకు తీసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి ,సమన్వయ కమిటీ నాయకులు



రంజాన్ అలీ ,గోనాథ్ ,రామ్మూర్తి ,పసుల రమేష్, మార్క రఘుపతి గౌడ్ ,బండి సదానందం గౌడ్ ,దుబాసి వెంకటస్వామి ,నల్లెల అనిల్ కుమార్ ,రాజమౌళి ,డాక్టర్ మడికొండ శీను ,బొమ్మ కంటి చంద్రమౌళి, గొట్ట రమేష్, జెమినీ , బొచ్చు అనంత్ ,లలిత, కొమరమ్మ ,పాల్గొన్నారు.

## 42వ డివిజన్ లో ఘనంగా కొండా సుష్మిత పటేల్ జన్మదిన వేడుకలు



**వరంగల్ సిటీ, ,మార్చి, 26(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ యువ నాయకురాలు, రాష్ట్ర మంత్రి కొండ సురేఖ మురళీధర్ రావు కుమార్తె అయిన కొండ సుష్మిత పటేల్ కు జన్మదిన వేడుకలు 42వ డివిజన్లో ఘనంగా నిర్వహించారు. బుధవారం 42వ డివిజన్ రంగశాయిపేటలో కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ ఆధ్వర్యంలో కొండా సుష్మిత పటేల్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్ధన్, మహిళా నాయకురాలు మంతెన సునీత, డివిజన్ అధ్యక్షులు ఏలుగు సాంబేశం మరియు పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి గుండు చందన పూర్ణచందర్ కేకును కట్ చేసి, పండ్ల పంపిణీ చేసినారు. అనంతరం వరంగల్ పోచమ్మ మైదాన్లో కాంగ్రెస్ పార్టీ నాయ కులు గోపాల నవీన్ రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ మరియు మహా అన్నదాన కార్యక్రమాలలో 42 డివిజన్ కు చెందిన పార్టీ నాయ కులు, కార్యకర్తలు హాజరైనారు. తూర్పు సోషల్ మీడియా ఇన్చార్జ్ సోమ లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోలుగొడ్డు అనిల్, జినుక రమేష్, కర్ర కుమార్, విలాసాగరం శ్రీనివాస్, ఎండి బషీర్, మునుకుంట్ల చంద్రమౌళి, పూసల కిరణ్, మజ్జిగ తిరుమల్, బండ్ల ప్రవీణ్, శంకేసి అనిల్, వడ్డే శిరీష్, ఆవునూరి కుమార్, పోశాల మల్లికార్జున్, బత్తిని వీరభద్రయ్య, వనం వేణు, పాల రంజిత్, విలాసాగరం కృష్ణ, కంచ మల్లయ్య, బోల్లికొండ విజయలక్ష్మి, సోమ అనిల్, దార బోయిన నగేష్, కేడల శేఖర్, శివ, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు

**-కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి**



**మరిపెడ,మార్చి, 26(ప్రజాజ్యోతి):** మతసామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు అని కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మరిపెడ మున్సిపాలిటీ తొమ్మిదో వార్డు మాజీ కౌన్సిలర్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో తొమ్మిదో వార్డులోని ఫాతిమా మసీదులో రంజాన్ నెల ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు ఇచ్చిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలోలో కాంగ్రెస్ జిల్లా యువ నాయకులు నూకల అభినవరెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు వేసవిలో కఠోరమైన రంజాన్ ఉపవాస దీక్షలు ఉంటూ భక్తి శ్రద్ధలతో అల్లాహ్ నుప్రార్థిస్తుంటారన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే అన్ని వర్గాల సమ్మేళనమని, అన్ని వర్గాల ప్రజలకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. కుల మతాలకు అతీతంగా అంతా కలిసి పండుగలు జరుపుకోవాలని,వచ్చే ఈద్ ను ముస్లిం సోదరులు సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దబోయిన ఐలమల్లు,మైనార్టీ నాయకులు షేక్ ఖలీల్ పాషా, షేక్ ఖాదర్ బాషా, షేక్ అఫ్జల్,మహ్మద్ అఫ్సర్,అజీజ్, సయ్యద్ సర్వర్,యాకుబ్ పాషా,కాంగ్రెస్ నాయకులు కొండం దశరథ,పానుగోతు రాంలాల్,గంధసిరి అంబరీష,గుండగాని వెంకన్న,అలువాల ఉపేందర్,భిక్షపతి,నల్లు శ్రీకాంత్ రెడ్డి,గుండగాని సుందర్,కుడితి నరసింహారెడ్డి,గిరిపురం లింగయ్య,వార్డు నాయకులు కారంపూడి ఉపేందర్,వెంకన్న,జాని,సోమన్న, షేక్ జాని,యల్లయ్య, షబ్బీర్,లింగయ్య, కొమ్ము భరత్,లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు. 16

## వడ్డీలేని రుణాలు పూర్తిగా మాఫీ...

**-సియం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన శాంతి మండల సమైక్య మహిళా సంఘాల సభ్యులు..!**



**సంగెం,మార్చి, 26(ప్రజాజ్యోతి):** మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను మంజూరు చేసిన సియం రేవంత్ రెడ్డికి ఎప్పటికి రుణపడీ ఉంటామని మహిళా సంఘాల సభ్యులు అన్నారు. బుధవారం రోజున మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి మహిళా సంఘాల ఆధ్వర్యం లో పాలాభిషేకం చెసారు. స్వయం సహాయక బృందాల మహిళలకు ఉగాది కానుకగా వడ్డీ లేని రుణాలను మంజూరు చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి,పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్క,పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డికి కృతజ్ఞతా భావంతో శాంతి మండల సమాఖ్య వివో అధ్యక్షులు,వివోఏలు,కృతజ్ఞతలు తెలిపారు. ఎంపిడిఓ రవీందర్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల బలోపేతానికి మహిళలను వ్యాపారవేత్తలుగా తయారు చేయుటకు బ్యాంకుల నుండి పొందిన రుణానికి చెల్లించిన వడ్డీని తిరిగి వడ్డీ లేని రుణాలుగా ఎస్ ఎస్ జిల ఎస్ బి అకౌంట్ కు జమ చేయటం జరిగిందని, మండలంలోని 1026 స్వయం సహాయక సంఘాలకు 2 కోట్ల 41 లక్షల 8 వేల 6 వందల 62 రూపాయలు మంజూరు అయినవని తెలిపారు. శాంతి మండల సమాఖ్య కార్యదర్శి రాజమణి,సంధ్యారాణి,కళావతి నరహరి,మాజీ జడ్పిటిసి వీరమ్మ,ఏపిఎం కిషన్,పంచాయతీ కార్యదర్శి రవీందర్,బండి రాధిక,గాయపు ఉమాదేవి,బానోతు మంగమ్మ,అప్పాల కవిత,సీసీలు గుండేటి ఏలియా ,కుమారం స్వామి,కృష్ణమూర్తి, సురేష్,వివోఏలు కృష్ణవేణి,సుమతి, విజయ, ప్రభాకర్,శ్రీనివాస్, విజయ్,యాకయ్య,మంజుల,సుహాసిని, పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం: ఎస్ఎఫ్ఐ

**రాష్ట్రంలో అభివృద్ధి లేని పాలన కొనసాగుతుంది**

**విద్యారంగ సమస్యలపై పోరాటం సాగిస్తాం..!**

**ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్**

**హనుమకొండ ప్రతినిధి మార్చి 26 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి లేని పాలన కొనసాగుతుందని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు బుధవారం హనుమకొండ జిల్లా శాయంపేట ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో శాయంపేట పట్టణ కేంద్రంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మం ద శ్రీకాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి సంవత్సరంన్నర అవుతున్న ఇప్పటివరకు విద్యారంగ సమస్యలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పట్టించు కోవడం లేదన్నారు విద్య రంగానికి అతి తక్కువ నిధులు కేటాయించి ప్రభుత్వ విద్య రంగా న్ని బ్రష్టు పట్టించే విధంగా ప్రభు త్వ పాలన తెలంగాణ రాష్ట్రంలో ఉందన్నారు. విద్యా ర్థులు ఏరుకొని తెచ్చుకున్న రాష్ట్రంలో ప్రభు త్వ పాలన బాగోలేదన్నారు రాష్ట్రంలో 7,200 కోట్ల దాకా స్కాలర్షిప్ ఫీజు రీయిం బర్స్మెంట్ పెండింగ్ లో ఉందని,పేద మధ్య తరగతి కుటుంబాల విద్యార్థులు పెండింగ్ బకాయి లు విడుదల కాకపోవడంతో తీవ్ర మైన ఇబ్బం దులు పడుతున్నారని ,రాష్ట్రంలో అభివృద్ధి పాలన లేదు అన్నారు విద్యాశాఖకు వెంటనే విద్యశాఖ మంత్రిని కేటాయించాల న్నారు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ విద్య సంస్థల్లో విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాల ను కల్పించాలన్నారు పెండిం గ్ లో ఉన్నటువంటి స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలనీ అన్నా రు లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వ ర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు ఆందోళన కార్య క్రమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు .ఎస్ఎఫ్ఐ శాయంపేట మండల అధ్య క్షులు ఎండి ఇస్మా యిల్, సాయి వర్కు మార్,అఖిల్ కన్నారావు, సన్నీ,శశాంక్, మంద అజయ్,సందీప్ పాల్గొన్నారు.




## అధికారులు స్పందించి న్యాయం చేయాలి

**-చెట్లను నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి**

**-బాధితులు జంపాల.రవీందర్**



**ములుగు,,మార్చి, 26(ప్రజాజ్యోతి):** భూ సమస్యలపై అధికారులు స్పందించి న్యాయం చేయాలని జామాయిల్ చెట్లను నరికిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితులు జంపాల రవీందర్ కుటుంబసభ్యులు తెలిపారు. బాధితులు మాట్లాడుతూ..గత 26 సంవత్సరాలుగా సర్వేనెంబర్ 1865/1/ఉ.1865/1 ఇ గల భూమి వెంకటాపూర్ శివారు లింగాపూర్ వద్ద ఉందన్నారు. ఈ భూమిలో 26 సంవత్సరాలుగా కాస్తులుండి ప్రతి సంవత్సరం ఏదో ఒక పంటను తీసుకుంటూ ఉన్నామన్నారు. మా తల్లిదండ్రులు మేము చిన్నతనంలో ఉన్నపుడు వారు ఈ భూమిని తీసుకొని కాస్తు చేశారని, అలాగే మా అన్నదమ్ములం పెద్దాయన అనంతరం మా భూమిని కాస్తు చేస్తూ అందులో జామాయిల్ మొక్కలు నాటామని,కానీ కొందరు వ్యక్తులు మాభూమిపై కన్నేసి కబ్జా చేయడానికి పూనుకున్నారని అన్నారు. మేము వివిధ పనులలో వేరువేరు గ్రామాలలో ఉన్నపుడు మా భూమిలో మాకు తెలియకుండా మొక్కజొన్న పంట వేశారని,మేము వద్దు అని చెప్పినప్పటికీ వినిపించుకోకుండా మొక్కజొన్న వేయడం, అలాగే జామాయిల్ తోట లో ప్రతిచెట్టును నరికి వేయడం జరిగిందని అన్నారు. మాభూమిలో ఇతరులు పంట వేయడం, వద్దని చెప్పిన మాపైనే తిరగబడి ఆది చేశారని బాదితులు తెలిపారు. దీనిపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని వారు అన్నారు. అలాగే అధికారులు కూడా స్పందించి మాకు తగిన న్యాయం చేయాలని బాధితులు తెలిపారు. వివరణ కొరకు వెంకటాపూర్ ఎస్సైకి ఫోన్ చేయగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు.

# "జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్" ..నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

**-గీసుగొండ మండల అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్**

**సంగెం,గీసుగొండ,,మార్చి, 26(ప్రజాజ్యోతి):**



జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం మండల వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు బుధవారం రోజున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్ అన్నారు. అనంతరం ప్రతి గ్రామంలో పాదయాత్రలు చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు గీసుగొండ మండలంలోని ఆరేపల్లి గ్రామంలొని శ్రీనివాస్ నివాసంలొ గీసుకొండ మండల కాంగ్రెస్,గ్రామ పార్టీ అధ్యక్షులు,మండల నాయకులతో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ గీసుకొండ మండల ప్రిపరేషన్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి టి. పిసిసి కార్యదర్శి భీమగాని సౌజన్య,పరకాల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చాడ కొమరారెడ్డి,మార్కెట్ డైరెక్టర్ అకుల రుద్ర ప్రసాద్,పత్తిపాక రవీందర్,మణి గోపాల్,కూసం రమేష్, ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. అనంతరం"జై బాపు,జై భీమ్,జై సంవిధాన్"పీఠికను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రతిజ్ఞ చేశారు . ఈ కార్యక్రమంలో గీసుకొండ మండల మహిళా అధ్యక్షురాలు సరిత,మండల నాయకులు కొమ్ము శ్రీకాంత్ ఎస్సీ సెల్ అధ్యక్షులు గొర్రె రాజు,బీసీ సెల్ అధ్యక్షుడు వజ్ర రాజు,వర్కింగ్ ప్రెసిడెంట్ నాగారం స్వామి,ఉపాధ్యక్షులు జన్ను రమేష్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నరేష్ శ్రీనివాస్,వినయ్,ఏలుకుర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు నల్ల సురేష్ గీసుకొండ గ్రామ పార్టీ అధ్యక్షుడు దౌడు ప్రవీణ్,వంచనగిరి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యుగంధర్ శాయంపేట రమేష్ మచ్చాపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు రవిందర్ విశ్వనాథపురం గ్రామ పార్టీ బద్రు నాయక్ కొమ్మాల ప్రవీణ్ తండాల గ్రామ పార్టీ అధ్యక్షులు రాజన్న రమేష్ తిరుపతి వివిధ గ్రామాల కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే చర్యలు తప్పవు

**సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠినంగా వ్యవహరిస్తాం**

**ఎస్ఐ రేఖ అశోక్**

**గణపురం,మార్చి, 26 (ప్రజాజ్యోతి):**



శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే చర్యలు తప్పవని ఇతరులను అవమానించే విధంగా సోషల్ మీడియాలో వాట్సాప్ గ్రూపులలో పోస్టులు పెడితే చర్యలు తప్పవని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ అన్నారు. బుధవారం మండలలోని గాంధీనగర్ గ్రామంలో కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రధానంగా యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా చదువు పై శ్రద్ధ వహించి జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలని అదేవిధంగా తల్లిదండ్రులు కూడా వారి పిల్లలను ఉన్నత చదువులు చదివించా లని గ్రామస్థులకు సూచించారు అదేవిదంగా గ్రామంలో ఎవరైనా ఇతరులను రెచ్చగొట్టే విధంగా గ్రామం లో శాంతిభద్రతలకు విఘాతం కలిగి ంచే విధంగా వాట్సాప్ గ్రూప్ లలో ప్రచారం చేసినా ఇతరుల పట్ల ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని వాట్సాప్ గ్రూపులలో ప్రచారం చేసినా వాట్స్అప్ స్టేటస్ లు పెట్టినా వారిపై చట్టరీత్య చర్యలు తప్పవని అన్నారు. వాట్సాప్ గ్రూపుల్లో శాంతి భద్రతలకు విగాథం కలిగించే ఏ రకమైన సమాచారం ప్రచారం చేసినా గ్రూపు అడ్మిన్ లదే బాధ్యతని గ్రామస్థులకు తెలిపారు. అదేవిధంగా గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి గ్రామస్థులందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో గ్రామస్థులకు ఎలాంటి సమస్య వచ్చినా డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని ఎవరు చట్టాన్ని చేతిలోకి తీసుకున్నా కఠినంగా వ్యవహరిస్తామని ఎస్ఐ రేఖ అశోక్ ప్రజలకు సూచించారు.

# బిఆర్ఎస్ పార్టీ గ్రామకమిటీ ఎన్నిక,

**శాయంపేట మార్చి 26 ప్రజా జ్యోతి :**



భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి, మరియు వరంగల్ రూరల్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆదేశానుసారం బుధవారం మండలంలోని పెద్దకోడపాక బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ కమిటీని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి,శాయంపేట మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సవాసి రమేష్ ఉపాధ్యక్షులు పైండ్ల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి దాసరి రవి కోశాధికారి పైండ్ల ఐలయ్య కార్యదర్శి వేములపల్లి కుమారస్వామి,యూత్ అధ్యక్షులు కోగిల రవి కిరణ్ఉపాధ్యక్షులు పైండ్ల భానుచందర్ ప్రధాన కార్యదర్శి నాగెల్లి సురేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. అనంతరం మెతుకు తిరుపతి రెడ్డి, మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో శాయంపేటలో బిఆర్ఎస్ జెండా ఎగరవేయాలని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని కమిటీలు వేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు మారపల్లి మోహన్, గోవిందాపూర్ గ్రామశాఖ అధ్యక్షులు దాసి శ్రావణ్ కుమార్, కొప్పుల గ్రామశాఖ అధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లు, మైలారం గ్రామశాఖ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి, టిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు ఘంటా శ్యాంసుందర్ రెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మారపల్లి నందం, సీనియర్ నాయకులు గడిపె విజయ్, దైనంపల్లి కరుణ్ బాబు, సావుల్ల కిష్టయ్య, పెద్దకోడేపాక ముఖ్య నాయకులు కోగిల తిరుపతి, కోగిల రవి, అమ్మ అశోక్, పైండ్ల శంకర్,అమ్మ రవి,చిట్టి రమేష్, పైండ్ల రాజయ్య, కుక్కల గణేష్, చింతల శ్రీనివాస్, కోగిల రాజేష్, చెక్క రఘుపతి, చెక్క చేరాలు, ముల్కనూరి చంద్రమొగిలి, మంద రాజు, కుక్కల సదయ్య, ముజిగిరి వేణు, ముజిగిరి రాజు,తదితర నాయకులు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**ప్రజా సమస్యల పరిష్కారం పై అధికారులు దృష్టిసారించాలి**

**సాగు త్రాగు నీటి సమస్య తలెత్తకుండా చూడాలి**

**కలెక్టర్ రాహుల్ శర్మ**

**గణపురం తాసిల్దార్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష**

**గణపురం,మార్చి, 26(ప్రజాజ్యోతి):**



అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యల పరిష్కారం పై అధికారులు దృష్టి సారించాలని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులు సమర్థంగా, పని చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు బుధవారం గణపురం తహసీల్దార్ కార్యాలయంలో నూతన రేషన్ కార్డులు విచారణ, త్రాగు, సాగు నీరు ఎల్ఆర్ఎస్ తదితర అంశాలపై రెవెన్యూ, పంచాయతి రాజ్, ఇరిగేషన్, వ్యవసాయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు సంబంధిత శాఖల అధికారులు తమ తమ విభాగాలకు సంబంధించిన ప్రస్తుత పరిస్థితిని వివరించారు. ప్రజలకు అందుతున్న సేవలను మరింత మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ముఖ్యంగా తాగు, సాగునీటి సమస్యల పరిష్కారం, ఉపాధి హామీ పనుల పురోగతి, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ వేగవంతంపై అధికారులు దృష్టి సారించాని తెలిపారు. పంట పొలాలు ఎండిపోకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రతి వారం సాగు నీటిపై మండల స్థాయిలో యాసంగి పంటకు నీటి నిర్వహణపై సమీక్ష నిర్వహించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. యాసంగి పంటకు నీటినిర్వహణపై ప్రతి మండలంలో రెవెన్యూ, వ్యవసాయ, నీటిపారుదల శాఖ అధికారులు సాగునీటి పంటకు నీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాగునీరు సమస్య ఎక్కడ వచ్చే అవకాశం ఉంటుందో నీటి పరిష్కారానికి రైతులను భాగస్వామ్యం చేసుకుంటూ అవసరమైన చర్యలను అధికారులు సమన్వయంతో తీసుకోవాలని అన్నారు. రైతులకు నీటి షెడ్యూల్ పై సమాచారం అందించాలని అన్నారు. పంటల సంరక్షణ కు అధికారులు కృషి చేయాలని అన్నారు. సాగునీరు విషయమై వచ్చే అంశాలపై దృష్టి పెట్టాలని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. మండలంలో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, నీరు అందేలా చూడాలని అన్నారు. నీటి కాల్వల వద్ద నీటిని బ్లాక్ చేయకుండా చూడాలని, ఎక్కడైనా గేట్ బ్లాక్ చేస్తే వెంటనే అధికారులను సమన్వయం చేసుకొని చర్యలు తీసుకోవాలని అన్నారు. నూతన రేషన్ కార్డులు ధరఖాస్తులు క్షేత్రస్థాయిలో పర్యటించి అర్హులను గుర్తించాలని సూచించారు ఈ సమావేశంలో తహసీల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, పంచాయతి, వ్యవసాయ, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.